# వాక్య నిర్మాణం - వాగ్దోషాలు - ఏకవాక్య ప్రశ్నలు

**[XVI] (అ విభాగం ) వాక్య నిర్మాణం – ఏక వాక్య ప్రశ్నలు :**

**1. భావ దోషానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.**

జ. తిక్కనకు గల బిరుదు 'కవి సార్వభౌముడు'.

**2. 'అన్నం'ను 'వణ్ణం'గా పలకడంలో ఉన్న దోషమేమిటి ?**

జ. ఇది ఉచ్ఛారణ దోషం. ఇక్కడ అచ్చుకు బదులు హల్లు ఉచ్చరింపబడుతుంది.

**3. 'జ్ఞానం'ను 'గ్యానం'గా పలకడంలోని ఉచ్చారణ దోషం ఏమిటి ?**

జ. 'జ్ఞానం'ను 'గ్యానం'అని పలకడంలో 'అనునాసిక దోషం' అనే ఉచ్చారణ దోషం ఉంది.

**4. 'రాముడు రావణుడు చంపాడు' అన్న వాక్యంలోని దోషం ఏది ?**

జ. ఈ వాక్యంలో 'భాషా దోషం' ఉంది. ( విభక్తి ప్రయోగంలో రావణుని చంపాడు అన్నది సరైన రూపం ఉంది.)

**5. 'కృష్ణదేవరాయలు ఆధునిక కవి'. ఈ వాక్యంలో దోషాన్ని ఏమంటారు ?**

జ. భావ దోషం.

**6. భాషా దోషానికి రెండు ఉదాహరణలు రాయండి.**

జ. 1) 'కవిత నిన్న మాట్లాడాడు'

2) 'నేను రేపు గోవా వెళ్ళాను' అనేవి భాషా దోషానికి ఉదాహరణలు.

**7. 'విధ్య'లో గల ఉచ్చారణ దోషం ఏది ?**

జ. 'విద్య' అని ఉచ్చరించాలి. దీనిలో అల్పప్రాణాలకు బదులు మహాప్రాణాలు పలకడం అనే ఉచ్చారణ దోషం ఉంది.

**8. 'భాషా దోషం' అంటే ఏమిటి ?**

జ. భాషకు సంబంధించిన దోషాలు భాషా దోషాలు.

**9. 'నా పుస్తకం నిన్న నీకు ఇస్తాను' ఇది ఏ దోషం ? సవరణ ఏమి ?**

జ. ఇది భాషా దోషం. 'నా పుస్తకం నిన్ననీకు ఇచ్చాను' – అనేది సవరించాలి.

**10. 'రాముడు రావణుడు చంపాడు' – ఇది ఏ దోషం ? సవరించండి.**

జ. ఇది భాషా దోషం. 'రాముడు రావణుని చంపాడు' అని సవరించాలి.

**11. భారతంను – బారతంగా పలికిన ఉచ్చారణ దోషం ఏది ?**

జ. మహాప్రాణాక్షరాన్ని అల్ప ప్రాణాక్షరంగా పలికిన ఉచ్చారణ దోషం.

www.sakshieducation.com